TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 52 | గురువారం 16-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ఐపీఎస్‌లలో 36శాతానికి పెరిగిన మహిళల వాటా

### తెలంగాణ నుంచి తగ్గిన ప్రాతినిధ్యం.. 4 నుంచి 1 శాతానికి చేరిక

**హైదరాబాద్, అక్టోబరు 15:** దేశంలో ఐపీఎసలో చేరుతున్న మహిళల సంఖ్య ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చి, ప్రస్తుతం 36శాతానికి చేరిందని సర్దార్ వల్లభ్‌భాయ్ నేషనల్ పోలీసు అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ వెల్లడించారు. ఈ నెల 17న అకాడమీలో 77వ బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 77వ బ్యాచ్‌లో మొత్తం 190 మందికి ఇన్‌డోర్, అవుట్‌డోర్ శిక్షణ ఇచ్చామని, వారిలో 174 మంది డైరెక్ట్ ఐపీఎసలు కాగా.. 16 మంది నేపాల్, భూటాన్, మాల్దీవులకు చెందిన పోలీసు అధికారులు ఉన్నారని చెప్పారు. దేశానికి చెందిన 174మందిలో 65మంది మహిళా అధికారులని.. ఐదేళ్ల క్రితం మహిళా అధికారులు 20.66 శాతంకాగా, ఈసారి 35.63 శాతానికి పెరిగిందని తెలిపారు. ఐపీఎసలో చేరుతున్న వారిలో గతంలో ఇంజనీరింగ్ చదివినవారు 69శాతం ఉండేవారని, ప్రస్తుతం 50శాతానికి తగ్గిందని.. ఆర్ట్స్, సైన్స్ గ్రూపుల నుంచి చేరుతున్నవారి సంఖ్య పెరిగిందని అమిత్‌గార్గ్ తెలిపారు.

## నలుగురికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి

### 13 మందికి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లుగా.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, అక్టోబరు 15:** రెవెన్యూ శాఖలో నలుగురు స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లకు అదనపు కలెక్టర్లుగా పదోన్నతి లభించింది. అలాగే 13 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించారు. ఈమేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులిచ్చారు. పదోన్నతి పొందిన 13 మంది స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన అధికారులు, రెవెన్యూ యంత్రాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. భూభారతి చట్టంలో సమస్యల పరిష్కారానికి స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నలుగురికి అదనపు కలెక్టర్లుగా, 13 మందికి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి ట్రెసా కృతజ్ఞతలు తెలిపింది. ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి, కార్యదర్శి గౌతమ్ కుమార్ అర్హులైన తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతులు ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.





# నేడే రాష్ట్రానికి ప్రధాని రాక..

## 13 వేల కోట్లకు పైగా పనులకు శ్రీకారం, ప్రారంభోత్సవాలు

- డ్రోన్ సిటీకి ప్రధాని శంకుస్థాపన
- శ్రీశైల మల్లన్న, భ్రమరాంబకు పూజలు
- 'జీఎస్టీ 2.0'పై కర్నూలులో సభ
- ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం
- రాష్ట్ర మంత్రులంతా కర్నూలులోనే
- ఏపీ... ఇప్పుడు ట్రెండింగ్!

మంగళవారం గూగుల్‌తో ఒప్పందంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించింది. గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాకతో మరోసారి జాతీయ స్థాయిలో వార్తల్లోకి ఎక్కుతోంది. ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' తొలి సభకు కర్నూలు వేదికైంది.

**కర్నూలు :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. రూ.13,400 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. శ్రీశైలంలోనూ పర్యటించనున్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' సభ ముఖ్య ఉద్దేశం. రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం చేసేలా.. వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేశారు. జాతీయ స్థాయి ప్రాధాన్యంతో కర్నూలులో జరిగే సభకు స్వయంగా ప్రధాని హాజరవుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీశైలం, కర్నూలులో మోదీ పర్యటన కోసం పది రోజులుగా విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై సీఎం చంద్రబాబు బుధవారం అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ప్రధాని పర్యటన ఇలా...**

ప్రధాని మోదీ తొలుత శ్రీశైలానికి చేరుకుని జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శించుకుంటారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారులోని రాగ మయూరి గ్రీన్ హిల్స్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లతో కలసి అక్కడికి సమీపంలోనే ఉన్న సభా వేదిక వద్దకు వెళతారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న డ్రోన్ సిటీకి మోదీ శంకుస్థాపన చేస్తారు. దీంతోపాటు రూ.13 వేల కోట్లకుపైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం... 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభలో పాల్గొంటారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు, ప్రయోజనాలను వివరిస్తారు. మొత్తంగా ఆరున్నర గంటలపాటు మోదీ పర్యటన ఉంటుంది.

**చంద్రబాబు సమీక్ష**

ప్రధాని మోదీ కర్నూలు, శ్రీశైలం పర్యటన ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు బుధవారం మంత్రులు, కర్నూలు, నంద్యాల ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. "గూగుల్ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడంలో ప్రధాని మోదీ చొరవ ఎంతో ఉంది. ఈ సమయంలో జరుగుతున్న పర్యటనను దిగ్విజయం చేసి కృతజ్ఞత చాటుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చేలా చూడాలి.

### బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో

# విచారణ నేడే

- సుప్రీంకోర్టు ఏం చెబుతుందన్న దానిపై ఉత్కంఠ
- విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని బెంచ్ ముందుకు రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్
- తదనుగుణంగా నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్ర మంత్రివర్గం సిద్ధం
- నేడు మధ్యాహ్నం క్యాబినెట్ భేటీ.. స్థానిక ఎన్నికలపై స్పష్టత వచ్చే చాన్స్

**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబరు 15:** తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ల కల్పన అంశంపై ఉత్కంఠ నెలకొంది. గురువారం జరిగే విచారణలో సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తి రేపుతోంది. మరోవైపు కోర్టు ఏం చెబుతుంది? తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై చర్చించేందుకు గురువారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం, పీసీసీ నేతలు పలుమార్లు ప్రకటించిన నేపథ్యంలో.. మంత్రివర్గం ఏయే నిర్ణయాలు తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా కొన్ని గంటల్లో బీసీ రిజర్వేషన్లు, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




## ఆడబిడ్డ ఆవేదనను అవమానిస్తారా?

**హైదరాబాద్, అక్టోబరు 15:**



భర్తను కోల్పోయిన బాధలో కన్నీటిపర్యంతమైన మాగంటి గోపినాథ్ భార్య, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆవేదనను అవమానించేలా మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆమె తన భర్తను తలుచుకొని.. కన్నీళ్లు పెట్టుకుంటే.. దాన్ని కూడా రాజకీయం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. విజ్ఞత మరచి విచక్షణలేకుండా కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు చేస్తోందని, విజ్ఞులైన ప్రజలు మంచి, చెడును ఆలోచించి తగినతీర్పును ఇస్తారన్నారు. బీజేపీ మహిళా నాయకులు కళావతి, బి.లక్ష్మి, శైలజ, ఆర్కే లక్ష్మి తదితరులు హరీశ్ సమక్షంలో బీఆర్ఎసలో చేరారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారికి గులాబీ కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతను ఉప ఎన్నికలో ఓడగొట్టేందుకు కాంగ్రెస్ 20 వేల దొంగఓట్లను కూడగట్టుకొందని, బిహార్‌లో ఓటు చోరీ అంటున్న రాహుల్ గాంధీ.. జూబ్లీహిల్స్‌లో ఓటు చోరీపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా ఉండమని రేవంత్‌కు ఆయనే బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రజలను అడుగడుగునా మోసగిస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ నిధులు ఇవ్వకుండా.. అభివృద్ధిని అడ్డుకొంటున్నదని ఆయన విమర్శించారు.



# ఆశన్న కూడా..

- లొంగుబాటుకు సిద్ధమవుతున్న మరో మావోయిస్టు అగ్రనేత
- 70 మంది సహచరులతో కలిసి నేడు ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి ఎదుటకు
- 11కు తగ్గిన నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య
- మహారాష్ట్ర సీఎం ఎదుట మల్లోజుల సరెండర్
- మరో 60 మందితో కలిసి ఆయుధాల అప్పగింత
- నక్సల్స్ పతనానికి మల్లోజుల లొంగుబాటు నాంది: ఫడణవీస్
- రూ.6 కోట్ల రివార్డు వేణుగోపాల్‌కే అప్పగింత
- బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో లొంగిపోయిన నక్సలైట్లు

**ములుగు, చర్ల, గడ్చిరోలి, కాంకేర్, అక్టోబరు 15:** మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ 60 మంది సహచరులతో కలిసి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఎదుట లొంగిపోగా.. ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న తన సహచరులు 70 మందితో కలిసి ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఎదుట గురువారం లొంగిపోయేందుకు సిద్ధమైనట్టు సమాచారం. మల్లోజుల టీమ్ లొంగిపోయిన 24 గంటల వ్యవధిలోనే ఆశన్న కూడా తన సహచరులతో కలిసి అదే బాట పట్టడం గమనార్హం.

# కేటీఆర్ తీరు హాస్యాస్పదం

## ఓటరు జాబితాలో తప్పిదాలు బీఆర్ఎస్ హయాంలోవే.. : మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,అక్టోబరు 15:** ఓట్ చోరీ అంశంలో పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న తీరుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యవహారం ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఓట్ చోరీ జరిగిన తీరును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సాక్ష్యాధారాలతో సహా ప్రజల ముందు పెట్టి ఉద్యమిస్తుంటే కేటీఆర్ మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమంలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు బీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. బీజేపీపాలిత రాష్ట్రాల్లో మాదిరిగానే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని సీట్లు ఓట్ చోరీకి పాల్పడే గెలిచినట్లు కేటీఆర్ చెప్పకనే చెప్పారన్నారు. మంత్రితో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్‌లో బుధవారం ప్రజల నుంచి వివిధ సమస్యలపైన వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పేద వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్న నేపథ్యంలో జూబ్లీహిల్స్ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డిపై నమ్మకం ఏర్పడిందన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి తీరుతాడన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇక మంత్రుల మధ్య ఎలాంటి విభేధాలూలేవని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. కాగా, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్తు సంక్షేమ బోర్డు ఏర్పాటు చే సి అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈమేరకు మంత్రిని బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చాయి.

**మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం**

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే "ఆస్ బయోటెక్(అరట ఆజ్ఫీచిఛిజి) ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్-2025"లో కీలకోపన్యాసం చేసే అవకాశం లభించింది.

### జూబ్లీహిల్స్‌లో మూడో రోజు

# 10 నామినేషన్లు




**బంజారాహిల్స్, అక్టోబరు 15:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా బుధవారం 10 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మొత్తం 13 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత.. పార్టీ నేతలు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్‌లతో కలిసి రెండు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేశారు. అంతకు ముందు ఆమె.. కుమార్తెలు దిశిర, అక్షర కుమారుడు వాత్సల్యానాథ్‌తో కలిసి జూబ్లీహిల్స్ శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక, స్వతంత్ర అభ్యర్థులుగా చిట్టిబోయిన సులోచనా రాణి, చలికా పార్వతి, చిట్టిబోయిన నటరాజా, మొహమ్మద్ అక్బరుద్దీన్, జమాల్పూర్ మహేశ్‌కుమార్, రహమాన్ షరీఫ్, కాంతే సాయన్న, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ తరఫున బుడ్డయ్య అంబోజు, ప్రజావెలుగు పార్టీ తరఫున ప్రవీణ్‌కుమార్ అరోళ్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 30 నామినేషన్‌లు దాఖలయ్యాయి.

# సామాజిక తెలంగాణ లక్ష్యంగా జనంబాట

**ప్రజలే మా గురువును వారి నుంచి నేర్చుకున్నాకే కొత్త పార్టీ యోచన ...**

**జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**కాంగ్రెస్ బీజేపీ లు తెలంగాణ ను ఆగం పట్టించాయి**




**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. గ్రామాల్లో యూరియా సమస్యతో పాటు పట్టణాల్లోనూ అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారాన్ని పక్కనపెట్టి ప్రతిపక్షాలనే ఈ ప్రభుత్వం తిడుతోంది. కనీసం జాతీయ పార్టీ అయిన బీజేపీ అయిన ఏమైనా చేస్తుందా అంటే అది లేదు. బీజేపీ కి 8 ఎంపీలు, 8 ఎమ్మెల్యేలను ఇస్తే తెలంగాణకు కనీసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.తెలంగాణలో ప్రస్తుతం ప్రతి గ్రామంలో అనిశ్చితి ఉంది. కేసీఆర్ గారి ప్రభుత్వంలో ప్రజలకు అందిన ప్రతిఫలాలు ఇప్పుడు అందటం లేదు. గతంలో ఇచ్చిన కేసీఆర్ కిట్స్ సహా ఏ ప్రయోజనాలను ఈ ప్రభుత్వం జనాలకు అందకుండా చేస్తోంది. తెలంగాణ తెచ్చుకున్న తర్వాత కూడా ప్రత్యేక రాష్ట్ర ఫలితాలు ప్రజలకు అందని పరిస్థితికి బాధ్యులు ఎవరు? జాగృతి సంస్థగా మేము గతంలో మా పని మేము చేసుకున్నాం.. అప్పుడు కూడా కేసీఆర్ గారి ఫోటో పెట్టుకోలేదు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత తెలియజేశారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారుదారులు వేరైనప్పుడు కెసిఆర్ ఫోటో పెడితే సందేశం వేరేవిధంగా వెళుతుందని అన్నారు . 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కావాలనే కుట్రతో బయటకు పంపారు...**

జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత



పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి కావాలనే బయటకి పంపారని మండిపడ్డారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు..**

22 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో సానుకూలంగా ఉన్నఒక్క రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ రాజీనామా పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

**జనంబాట పోస్టర్ ఆవిష్కరణ**

జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

# దొంతిని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**తొవ్వ హన్మకొండ ,అక్టోబర్ 15**
నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ స్మారక కార్యక్రమంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు హన్మకొండ జిల్లా వడ్డేపల్లి పిజెఆర్ గార్డెన్స్ లో నిర్వహించగా . ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు గార్లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...కార్యక్రమంలో నగర మేయర్ సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చిన్న తప్పిదం విద్యార్థి ప్రాణాలు పోయాయి

**స్కూల్ ప్రిన్సిపాల్ దాడి విషాదానికి దారితీసింది**

**తొవ్వ, ప్రతినిధి ,అక్టోబర్ 15:**
జార్కండ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపుతోంది. గర్వా జిల్లాలోని ఓ స్కూల్‌లో 12వ తరగతి చదువుతున్న దివ్య కుమారి సెప్టెంబర్ 15న నిర్ణీత డ్రెస్ కోడ్‌కు విరుద్ధంగా చెప్పులు వేసుకుని స్కూల్‌కు వచ్చింది. అసెంబ్లీలో నిలబడి ఉండగా, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ద్రౌపది మింజ్ అందరి ముందూ ఆమెను గట్టిగా



మందలించింది. అంతేకాకుండా చెంపపై బలంగా కొట్టిందని సహ విద్యార్థులు చెబుతున్నారు. ఈ అవమానం దివ్య మనసులో ముద్రపడిరది.తొలుత సాధారణంగానే ఉన్న దివ్య, సంఘటన తర్వాత మానసికంగా కుంగిపోయింది. ఇంట్లో మాట్లాడకుండా, ఒంటరిగా ఉండటం ప్రారంభించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పరిస్థితి విషమించడంతో ఆమెను డాల్టన్‌గంజ్ ఆసుపత్రికి, అక్కడి నుంచి రాంచీ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినా, మానసిక ఒత్తిడి తీవ్రంగా ప్రభావం చూపడంతో అక్టోబర్ 14న దివ్య ప్రాణాలు కోల్పోయింది. చిన్న తప్పిదానికి ఇంత పెద్ద శిక్ష పడడం పై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దివ్య మృతితో ఆగ్రహంతో ఉన్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు రోడ్డుపై మృతదేహంతో నిరసన చేపట్టారు. తెహ్రీ భండారియా చౌక్ వద్ద రోడ్డును దిగ్బంధించడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు, జిల్లా అధికారులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడంతో నిరసన కొంతసేపటికి వెనక్కి తీసుకున్నారు. అయితే, ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన విద్యాసంస్థల్లో శారీరక, మానసిక శిక్షల పై మళ్లీ చర్చకు దారితీసింది. విద్యార్థులపై ఒత్తిడి పెంచే శిక్షణా విధానంపై నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న తప్పిదాన్ని కూడా అవమానకర పద్ధతిలో చూపించడం, అందరి ముందు అపహాస్యానికి గురిచేయడం పిల్లల మనసుకు తీవ్ర దెబ్బతీస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. విద్యార్థుల భావోద్వేగాలను అర్థం చేసుకునే బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని సామాజిక వేత్తలు అంటున్నారు.దివ్య మరణం దేశవ్యాప్తంగా అనేక పాఠశాలలకు హెచ్చరికలా మారింది. క్రమశిక్షణ పేరుతో అమానుష ధోరణిని ప్రదర్శించే ఉపాధ్యాయులపై పర్యవేక్షణ తప్పనిసరి అని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. పిల్లల మనసులను గౌరవించే, అర్థం చేసుకునే విద్యా వాతావరణం లేకుండా ఇలాంటి విషాదాలు పునరావృతం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ర్యాలీకి విజయ్ సమయానికి రాకపోవడం వల్లే గందరగోళం

**కరూర్ ర్యాలీలో తొక్కిసలాటపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్టాలిన్ స్పందన**






**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
తమిళనాడు కరూర్‌లో సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన ప్రచార ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో ప్రాణనష్టం సంభవించడంతో అసెంబ్లీలో ఈ విషయంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్టాలిన్ స్పందిస్తూ, ర్యాలీకి విజయ్ సమయానికి రాకపోవడం వల్లే గందరగోళం నెలకొందని వ్యాఖ్యానించారు. మధ్యాహ్నం వస్తారని ప్రకటించడంతో వేల సంఖ్యలో అభిమానులు తరలివచ్చారని, కానీ ఆయన రాత్రి ఆలస్యంగా రావడంతో పరిస్థితి అదుపు తప్పిందని వివరించారు. ప్రచార వాహనం నేరుగా జనసందోహం మధ్యకు తీసుకెళ్లడం కూడా పెద్ద తప్పిదమని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ చర్య కారణంగానే గందరగోళం చెలరేగి, తొక్కిసలాట చోటుచేసుకుందని అన్నారు. టీవీకే పార్టీ నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని, తాగునీరు, వైద్య సదుపాయాలు సహా ప్రాథమిక ఏర్పాట్లు సరిగా చేయలేదని విమర్శించారు.ఈ ఘటనలో అంబులెన్సులు సహాయం అందించేందుకు ప్రయత్నించగా,టీవీకే కార్యకర్తలు రెండు అంబులెన్సులపై దాడి చేయడం తీవ్రంగా ఖండనీయమని స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులపై ఇప్పటికే ఇద్దరిని అరెస్టు చేశామని వెల్లడిరచారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు సీబీఐ విచారణకు అప్పగించబడిరదని గుర్తుచేశారు. విజయ్ ర్యాలీకి అనుమతులు ఎలా మంజూరు చేశారని ప్రతిపక్షాలు సభలో ప్రశ్నించడంతో వాతావరణం ఒకింత వేడిగా మారింది.

# బీహార్ ఎన్నికల దిశగా జేడీయూ మొదటి అడుగు

**- తొలి జాబితా ప్రకటింపు**



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
బీహార్ శాసనసభ ఎన్నికలు దగ్గరపడు తుండటంతో రాష్ట్రంలో రాజకీయ వేడి పెరిగింది. ఇప్పటికే బీజేపీ 71 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తూ బరిలోకి దిగింది. దానికి సమాంతరంగా జేడీయూ కూడా నేడు తన తొలి జాబితాను ప్రకటించింది. మొత్తం 57 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన ఈ జాబితాలో కీలక నియోజకవర్గాల నుంచి ప్రముఖ నాయకు లకు అవకాశం దక్కింది. రాజ్‌గిర్ నుంచి కౌశల్ కిషోర్, కల్యాణ్‌పూర్ నుంచి మహేశ్వర్ హజారా, మోర్వా నుంచి విద్యాసాగర్ నిషాద్, సోన్‌బర్సా నుంచి రత్నేశ్ సదా, మొకమా నుంచి అనంత్ సింగ్, మీనాపూర్ నుంచి అజయ్ కుశ్వాహ, ఎక్మా నుంచి ధమల్ సింగ్ పోటీ చేయనున్నట్లు పార్టీ ప్రకటించింది. ఈ జాబితాతో జేడీయూ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. బీహార్ ఎన్నికల్లో ఈసారి ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. మొత్తం 243 స్థానాల్లో బీజేపీ, జేడీయూ చెరో 101 సీట్లు పంచుకోగా, చిరాగ్ పాశ్వాన్ ఆధ్వర్యంలోని ఎల్‌జేపీ (ఆర్)కు 29 స్థానాలు, మిగిలిన ఆర్ఎల్ఎం, హెచ్ఏఎం (ఎస్) పార్టీలకు ఆరు స్థానాలు కేటాయించారు. సీట్ల పంపకాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటికే వెల్లడిరచారు. రెండు దశల్లో జరగనున్న ఈ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ నవంబర్ 6న, రెండో విడత నవంబర్ 11న నిర్వహించనున్నారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజున ఫలితాలు వెలువడనున్నాయి.ఈ నేపథ్యంలో జేడీయూ జాబితా విడుదలతో బీహార్ ఎన్నికల రంగంలో పోటీ మరింత హెూరాహెూరీగా మారింది.

## ఈక నారాయణను మంత్రి సీతక్క పరామర్శ

**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**



హన్మకొండ హాజారా హాస్పిటల్‌లో ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఈక నారాయణ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పరిస్థితిని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. మంత్రి హాస్పిటల్‌లో ఆయన ఆరోగ్య పరిస్థితులను డాక్టర్ల ద్వారా తెలుసుకొని, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చంద్ర, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగరవి యాదవ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమానికి తోడ్పడ్డారు.ఈ పరామర్శ ద్వారా స్థానికులు, రాజకీయ నాయకులు వ్యక్తిగత క్షేమం మరియు ఆరోగ్య పరిరక్షణ పట్ల మంత్రి కట్టుబాటును గుర్తించగా, స్థానిక జనాలకు పాజిటివ్ సంకేతం ఇచ్చింది.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీపై సమీక్ష

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనం - అక్రిడిటేషన్ కార్డుల త్వరిత జారీ - జర్నలిస్టుల సంక్షేమం పరిరక్షణ**

**తొవ్వ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
హైదరాబాద్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్.ప్రియాంక, సీఎం సిపిఆర్వో మల్సూర్‌తో కలిసి జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీపై సమగ్ర చర్చ నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ, పాలసీ మార్గదర్శకాలు, జర్నలిస్టుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కొనసాగిస్తున్న కృషి, అమలు చేసిన విధానాలు వివరిస్తూ, ఈ సమావేశంలో అధికారులను మార్గనిర్దేశం చేశారు. మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు, అక్రిడిటేషన్ పాలసీ ద్వారా జర్నలిస్టుల గౌరవాన్ని, వారి సంక్షేమాన్ని కాపాడే విధంగా మార్గదర్శకాలు రూపొందించడం అత్యంత ముఖ్యమని. పాలసీ ప్రకారం వీల్కెనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని, అధికారులు తుది రూపంలో పాలసీని తీసుకొచ్చి అమలు చేయాలని సూచించారు. ఈ చర్య ద్వారా అర్హులైన జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సకాలంలో పొందగలుగుతారు.సమావేశంలో అధికారులు, కమిషనర్ మరియు ఇతర అధికార ప్రతినిధులు చర్చలకు పాల్గొని, అక్రిడిటేషన్ విధానంలో సవరణలు, సౌకర్యాలు, డిజిటల్ సౌకర్యాల అమలు, సమాచార పరిరక్షణ, మరియు జర్నలిస్టుల సమాచార నాణ్యతను



పెంపొందించడానికి అనుసరించాల్సిన మార్గాలను సమీక్షించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ఈ విధానాల అమలుకు పూర్తిగా సన్నద్ధత వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, తద్వారా జర్నలిస్టుల పనితీరు మెరుగ్గా ఉండటమే కాకుండా, ప్రభుత్వ విధానాలపై వారి విశ్వసనీయత పెరుగుతుందని. అలాగే, సమగ్ర పాలసీ ద్వారా మీడియా ప్రతినిధులు సౌకర్యవంతమైన వాతావరణంలో పనిచేయగలుగుతారని, వారి లబ్ధి, గౌరవం మరియు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందని తెలిపారు.

# కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష..

**- ధాన్యం కొనుగోళ్లకు స్పష్టమైన దిశా నిర్దేశం**

**తొవ్వ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
హైదరాబాద్: సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ రోజు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అధికారులు, కలెక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ, గత అనుభవాలను పునరాలోచించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోపాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు, సరైన వసతులు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. మంత్రికి తెలుసుకున్న వివరాల ప్రకారం, ఈ వానాకాలంలో ధాన్యం దిగుబడి రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదయింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి అన్ని కాలాలలో సాధించిన అతి పెద్ద దిగుబడి అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రైతులు ఎటువంటి ఆలస్యం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో నేరుగా చేరేలా చర్యలు చేపట్టాలని మంత్రిత్వ శాఖకు సూచించారు. ధాన్యం కొనుగోలు వివరాలను తక్షణమే నమోదు చేయాలని. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని, మిల్లర్లతో సమన్వయం సక్రమంగా కొనసాగించాలని, అవసరమైతే రవాణా వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



అందుబాటులో ఉంచడం, అదనపు ఖర్చుల వద్దా వెనకాడకుండా చర్యలు తీసుకోవడం ముఖ్యమని తెలిపారు.మంత్రిత్వ శాఖ ద్వారా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులు సమన్వయం చేస్తూ, కొనుగోళ్ల ప్రక్రియను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లింపులు కూడా ప్రజా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా రైతుల కొనుగోలు సౌకర్యం మెరుగ్గా ఉండగా, వ్యవస్థలో సరైన పారదర్శకత వుతుంది అని పేర్కొన్నారు.

# బీసీ మహిళపై కాంగ్రెస్ మంత్రుల అవమానం దారుణం

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
బీజేపీ–బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మంత్రుల చేత జరిగిన ఘోర అవమానాన్ని తీవ్రంగా ఖండిరచారు. భర్తను కోల్పోయి గాఢమైన దుఃఖంలో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టిన సందర్భాన్ని "డ్రామా, సీరియల్" అని తారుమారుగా విమర్శించడం సగటు మానవీయతను దాటిపోయిందని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మహిళలను తక్కువబట్టి, అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రవర్తించిందని ఆయన మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు ప్రజలు కన్నీళ్లు పెట్టిన సందర్భంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయబడలేదని. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, మహిళల భావాలను అవమానపరుస్తున్నట్టు ఉన్నాయి. మాగంటి సునీత రోడ్డు మీద నిలబడి ప్రకటనా కార్యక్రమం చేసినందుకు ఆమెపై కేసు నమోదు చేయడం, మహిళా నాయకులపై భిన్నమైన దృష్టిని చూపడమే కాదని ఆయన విమర్శించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వివరించారు, మాగంటి సునీత జామా మసీదు వద్దే నిలబడి ప్రచారం చేసింది, మసీదులోకి వెళ్లలేదు. ఆమెకు, చిన్న కూతురుకు కేసులు నమోదు చేయడం, ఇతర బీఆర్ఎస్ నేతలపై కూడా ఇలాంటి చర్యలు చేయాలని చూపించడం చట్టానికి విరుద్ధం. కాంగ్రెస్ పార్టీ మహిళల భావోద్వేగాలను,



వ్యక్తిగత దుఃఖాన్ని అవమానపరిచే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. అలాగే, మహిళా కమిషన్‌కు సంబంధించిన నోటీసులు పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చినట్టు లేదు అని ప్రశ్నిస్తూ, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఇచ్చిన ప్రతిస్పందనతో పోల్చి చూశారు. మహిళల గౌరవాన్ని, బీసీ సంఘాల హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన మళ్లీ స్పష్టం చేశారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు, బీసీ సమాజం కోసం బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా మద్దతు ఇస్తూనే ఉంటుంది. మహిళలపై అవమానాన్ని వ్యతిరేకిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన కోరారు.

# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025లో కీలకోపన్యాసం నిర్వహించనున్నారు. ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో లైఫ్ సైన్సెస్ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మ కమైన ఈ సదస్సులో ప్రసంగం చేయడం ద్వారా ఆయన అనుభవాలు, తెలంగాణలో చేసిన అభివృద్ధి, కొత్త అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేస్తారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవాన్ని పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం ప్రత్యేకత. సదస్సు ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగుతుంది. మంత్రి శ్రీధర్ బాబు గత రెండు సంవత్సరాల్లో లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణలో సాధించిన పురోగతులు, కొత్త అవకాశాలు, పరిశ్రమలకు ఏర్పడిన అనుకూల పరిస్థితులపై ప్రసంగం చేస్తారు.

## తెలుగులో తొలి నేపథ్య గాయని బాల సరస్వతి కన్నుమూత

**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**



తెలుగులో తొలి నేపథ్య గాయని బాల సరస్వతి(97) మృతి చెందారు. హైదరాబాద్‌లో ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచినట్లు ఆమె కుటుంబ సభ్యులు ప్రకటించారు. చిన్న వయసు నుంచే సంగీతం పట్ల ఆసక్తి చూపిన బాల సరస్వతి ఆరేళ్ల వయసు నుండి పాటలు పాడడం మొదలుపెట్టారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కి పైగా పాటలను ఆలపించారు. లలిత సంగీత దిగ్గజంగా పేరొందిన బాల సరస్వతి 1939లో 'మహానంద' సినిమాతో తెలుగులో తొలి నేపథ్య గాయనిగా గుర్తింపు పొందారు. ఆకాశవాణి కార్యక్రమాల ద్వారా తెలుగు ప్రజలకు పరిచయం అయిన ఆమె, 'సతీ అనసూయ' సినిమాలో తొలి పాటను ఆలపించారు. తెలుగు చిత్ర పరిశ్రమ తొలి దశలో అనేక మధుర గీతాలను ఆలపించి, సంగీత ప్రియులను మంత్రముగ్ధులయ్యేలా చేశారు. 1930 నుండి 1960 వరకు తెలుగు, తమిళ చిత్రాల్లో పాటలు పాడటమే కాకుండా, పలు చిత్రాల్లో నటన ద్వారా కూడా మెప్పించారు. ఆమె సంగీత కృషి, సాహితీ మాధుర్యాన్ని తరాల తరాలుగా గుర్తు పెట్టి, సంగీతరంగంలో ఒక వెలుగు నిలిచిపోయింది. బాల సరస్వతికి సమకాలీనులు, అభిమానులు, సంగీత ప్రపంచం ఆరాధనతో, గౌరవంతో స్మరించుకుంటున్నారు. విశేషంగా, బాల సరస్వతి పాటల ద్వారా తెలుగు సినీ సంగీతంలో ఒక విప్లవాత్మక చరిత్రను సృష్టించారు. ఆమె జీవిత కాలం, సంగీత కృషి తెలుగు చిత్రసీమలో శాశ్వత ముద్రను వేసి, యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది

## కామారెడ్డిలో ఘోర రోడ్డు ప్రమాదం..

**- ముగ్గురు అక్కడికక్కడే మృతి**



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్న సమయంలో రాంగ్ రూట్‌లో వచ్చిన టిప్పర్ వాహనం స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులుమహిళ, వృద్ధుడు, 3 సంవత్సరాల బాలుడుఅక్కడికక్కడే మృతి చెందగా, ఆరు నెలల చిన్న పాప పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. స్థానికులు సంఘటన సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేశారు. ఆ పాపను వెంటనే కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం నేపథ్యంలో సంబంధిత కేసు నమోదు చేసి, పూర్తి దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, రహదారిపై నిబంధనలు పాటించకపోవడం, రాంగ్ రూట్‌లో టిప్పర్ వాహనం ప్రవేశించడం ప్రధాన కారణంగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అధికారులు ప్రజలను రహదారుల్లో జాగ్రత్తగా, నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి



**న్యూఢిల్లీ, బంజారాహిల్స్, అక్టోబరు15:**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు బీజేపీ తన అభ్యర్థిని ప్రకటించింది. పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి(49)ని తమ అభ్యర్థిగా బీజేపీ నాయకత్వం ఖరారు చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ బుధవారం జారీ చేశారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిని బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో నిర్ణయించినట్లు సోమవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వార్త ప్రచురితమైన సంగతి తెలిసిందే. 2023 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ తరపున జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసిన దీపక్ రెడ్డి 25,866 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన దీపక్ రెడ్డికే తిరిగి టికెట్ కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోపాటు రాష్ట్ర పార్టీ నాయకత్వం పట్టుబట్టింది. దీంతో అధిష్ఠానం దీపక్ రెడ్డికే టికెటు ఖరారు చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నవంబరు 11న జరగనుంది. 14వ తేదీన ఫలితం వెలువడనుంది.

# బీసీ రిజర్వేషన్ల.. కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శ

**- కేసీఆర్ గూర్చి కేటీఆర్ గుర్తుచేసిన వివరాలు**

**- బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు - అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అవసరం**

**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన పనిని శాసనసభలో చేయడం, నెపాన్ని ఇతరులపై దాటవేయడం వంటి చర్యలు మంచివి కాదని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీసీ జేఏసీ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యతో సమావేశమైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బీసీ ఐక్యాద్వార ధరణాకు బీఆర్ఎస్ పార్టీ నైతిక మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.కేటీఆర్ గుర్తు చేసిన వివరాల ప్రకారం, 2004లో ఆర్. కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రికి వెళ్లి కేసీఆర్ మూడు కీలక అంశాలను ప్రతిపాదించారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్ల పెంపు కోసం వెసులుబాటు కల్పించడం, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు అవసరమని అడిగిన విషయం. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాలను మొదటిసారిగా గుర్తించిన నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై మా పార్టీ విధానం స్పష్టంగా ఉంది. గతంలో శాసనసభలో రెండు సార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో సరైన ప్రచారం చేయలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో పేర్కొన్నప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. కానీ తర్వాతి కాలంలో కాంగ్రెస్ పార్టీ వివిధ సందర్భాలలో, రకాలుగా బీసీ రిజర్వేషన్లపై మాట మార్చింది. రాజ్యాంగ సవరణ, పార్టీ ప్రతినిధుల హామీలు, ఆర్డినెన్స్, బిల్లు, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత మాత్రమే రిజర్వేషన్లు వస్తాయని ప్రకటించడం వంటి చర్యలు చిత్తశుద్ధి లేని శివపూజలే అని కేటీఆర్ విమర్శించారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో మా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా నిలదీస్తూనే ఉంటాము. బీసీ సంఘాల ప్రతీ ప్రయత్నాన్ని మేము



మద్దతు ఇస్తూ, బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం, ఆయన నాయకత్వంలోనే రావాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటిపై నిలబడతూనే మేము బీసీ రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్తాము. 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలకు మాత్రమే కాకుండా, విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, ఇతర రంగాల్లో కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కేటీఆర్ అదనంగా చెప్పారు, కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్న కార్యక్రమాల అమలు పైన బీసీ సంఘాలు పూర్తిగా కచ్చితంగా నిలదీయాలి. అన్ని హామీలు, 42 శాతం రిజర్వేషన్ల అమలు అన్ని రంగాల్లో ఉండేలా చూడాలి. బీసీ సంఘాలు సరైన డిమాండ్ చేయాలి. రాహుల్ గాంధీ, నరేంద్ర మోడి ఇద్దరూ ఒక్క మాట చెప్పగలిగితే బీసీ రిజర్వేషన్ల అంశం తక్షణమే పరిష్కారమవుతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టితే అనుకూలంగా పాస్ అవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పండగ ఆఫర్లలో సైబర్ మోసాలపై హెచ్చరిక



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
పండగ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఆన్‌లైన్ షాపింగ్ చేసే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళి, దీపోత్సవాల సమయంలో సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి ఆర్థికంగా మోసపెడుతున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ఒక మహిళ ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ. ఒక లక్షా 40 వేల వరకు మోసపోయారు. అజంపురాకు చెందిన వృద్ధుడు ఫేక్ కస్టమర్ కేర్ కాల్ ద్వారా రూ. ఒక లక్షా 2 వేల వరకు తన ఖాతా నుంచి పోగొట్టుకున్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో నమ్మకంకాని ఆఫర్ల లింకులు పంపి, ఆ ఫైల్స్ డౌన్‌లోడ్ చేయించిన తర్వాత వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. కొందరు చిన్న మొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించమని చెప్పి, తర్వాత పెద్ద మొత్తాన్ని మోసగిస్తున్నారు. పోలీసుల సూచనలు ప్రకారం గుర్తుతెలియని లింకులు, ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయవద్దు. కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన వెబ్‌సైట్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి. అపరిచిత లింకులు, పోర్టళ్లలో బ్యాంక్, కార్డు వివరాలను ఎల్లప్పుడూ నమోదు చేయవద్దు. బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రా పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించరాదు. అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు రెండు దశల ప్రమాణం ఎల్లప్పుడూ ఎనేబుల్ చేయాలి.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేయడం ద్వారా నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలకు పండగ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అక్రమ డబ్బాలు,అక్రమ నిర్మాణాలు ఇవన్నీ కనిపించట్లేదా

# మున్సిపల్ కమిషనర్ సాబ్...?

**సరిపోను మామూళ్లు ముట్టలేదా...?**

**కటిక నిరుపేద మహిళా, సరిగా కుటుంబం సాధ లేని నిరుపేద పై నీ జులుం నా...?**

**జిల్లా కోర్టు ఎదురుగా,తొర్రూరు వైపు మూడు కోట్ల సెంటర్లకు వెళ్లే దారి,బంధం కుంట రోడ్డు,ఆర్టీసీ బస్టాండ్ రోడ్,రైల్వే స్టేషన్ రోడ్ లలో ఉన్న డబ్బాలను ఏమంటారో మరి వీటికి సమాధానం చెప్పగలరా కమిషనర్ సాబ్....?**

**మీ కార్యాలయంలో ప్రతి ఉద్యోగి నెలవారీ మామూళ్లు ఎంతేంతో లెక్కలు తేల్చమంటారా కమిషనర్ సాబ్.....?**

**మరి వారికి లేని ప్రభుత్వ నియమ నిబంధనలు వీరికి ఎలా వర్తిస్తాయో కమిషనర్ గారు సమాధానం చెప్పండి జర....?**

**మీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మరి ఏం చేస్తున్నట్టు ఉద్యోగం చేస్తున్నట్టు మామూళ్లకు అలవాటు పడుతున్నట్టు**

**అనేక ఆరోపణలు ఉన్నాయి.దీనికి కూడా సమాధానం మీరే చెప్పాలి కమిషనర్ సాబ్....?**



కమిషనర్ సాబ్ ఇప్పటివరకు మీ కార్యాలయానికి మహబూబాబాద్ పట్టణంలో అక్రమ డబ్బాల నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో మీకు తెలుసా...? మా దగ్గర లెక్కలతో సహా ఉన్నాయి. ఏ ఫిర్యాదు దార వద్ద ఎంతెంత మామూలు తీసుకున్నారో లెక్కలతో సహా మా దగ్గర చిట్టా ఉందని గుర్తుంచుకోండి కమిషనర్ సాబ్... ?

వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ నిరుపేద మహిళ తన కుటుంబాన్ని పోషించుకొనుట కొరకు మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఓ బజారులో చిన్న కిల్లి కొట్టు దుకాణం ఏర్పాటు చేసుకుంది.తను ఆరోగ్య పరిస్థితుల నిమిత్తం బరువు,మోటు పనులు చేయలేక కుటుంబాన్ని సాధలేక ఏదో కుటుంబం ని చిన్నపాటి పోషణతో కుటుంబాన్ని సాదుకుందామని చిన్న షాప్ లాగా ఒక డబ్బా ఏర్పరచుకుంటే మీ కనులు ఓర్వడం లేదా ఈ సామాన్యులపై అన్ని రకాల ఆదాయ వనరులు ఉన్న ఉన్నత స్థాయి కుటుంబాలకు తెల్ల చొక్కా సర్దార్ బట్టలు వేసుకున్న వారికి మీ రాచ మర్యాదలు చేస్తూ మీరు వారి వద్ద నుండి ఆమ్యామ్యాలు పుచ్చుకొని మాలాంటి నిరుపేదలకు నిలువ నీడ లేకుండా చేస్తూ ఇలాంటి నిరుపేదలకు నోటీసులు పంపించడం సభ బే నా కమిషనర్ సాబ్...ఒక్కసారి మీరే వెనుతిరిగి ఆలోచించుకోండి.అని ఆ మహిళ మీడియా ముఖంగా తన గోడు వెళ్ళబోసుకుంది.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ తన తీరు మార్చుకొని ఇలాంటి నిరుపేదలపై తన మొండి వైఖరిని మార్చుకోవాలని కోరుతున్న నిరుపేద మహిళ.




# హన్మకొండలో దశదిన కర్మకు ముఖ్యమంత్రి హాజరు

**- ముఖ్యమంత్రి పుష్పాంజలి, సానుభూతి**

**- కుటుంబ సభ్యులతో సమావేశం - నేతలు, ప్రజలతో సహభోజనం**



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 15:**
హన్మకొండ జిల్లా వడ్డేపల్లిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరై కాంతమ్మ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. క్రమంలో, కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి సహపంక్తి భోజనం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచందర్ నాయక్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్దపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా కార్యక్రమాన్ని వీక్షించారు. పుష్పాంజలి మరియు ఫోటో ఫ్రేమ్ ఘటింపు తర్వాత, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో ఘనంగా చర్చించారు. ఈ సందర్భంలో ముఖ్యమైన సాంఘిక, ప్రాంతీయ అంశాలపై కూడా ప్రధానంగా సమీక్ష జరిగింది.కాంతమ్మ గారి జీవితం, సేవలను గుర్తు చేసుకునే విధంగా ప్రసంగాలు, స్మరణార్థ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. స్థానికులు కూడా ఈ ఘట్టంలో పాల్గొని సానుభూతి వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, మంత్రులు సంఘటనకు సంబంధించిన అనేక అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమ పాఠాన్ని సానుకూలంగా, సులభంగా నిర్వహించడం కోసం ప్రత్యేక సూచనలు అందించారు.విభిన్న సామాజిక వర్గాల ప్రజల మధ్య సానుకూల, సౌహార్దపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడిరది. కార్యక్రమ ముగింపు సమయంలో, ప్రధాన అథితులు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు కలిసి స్నేహపూర్వక, శాంతియుత వాతావరణంలో సమావేశాన్ని ముగించారు.

## ప్రియుడితో భర్తను

# చంపించిన భార్య

**వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే దారుణం**

**ఆమె, ప్రియుడు అరెస్టు.. సహకరించిన మరో ఇద్దరు**



**నాగర్‌కర్నూల్ క్రైం, అక్టోబరు 15:**
వివాహేతర సంబంధానికి భర్త అడ్డొస్తున్నాడని, అతడిని తన ప్రియుడితో కలిసి చంపించిందా భార్య. ఆపై ప్రియుడితో కలిసి ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు విఫలయత్నం చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. రూరల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన మైనగాని రాముడు (37)కు, పెద్దకొత్తపల్లి మండలం వెన్నచెర్లకు చెందిన మానసతో 14 ఏళ్ల క్రితం పెళ్లయింది. ఈ దంపతులు నాగర్‌కర్నూల్‌లోని అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆరు నెలల క్రితం మానసకు పెద్దముద్దునూర్‌కు చెందిన సురేశ్ గౌడ్‌తో పరిచయం ఏర్పడి.. అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో భర్తను అడ్డు తొలగించుకోవాలని మానస నిర్ణయించుకుంది. ప్రియుడు కౌకుంట్ల సురేశ్‌గౌడ్‌తో కలిసి పథకం వేసింది. ఈనెల 11న పెద్దమద్దనూర్‌లో పార్టీ ఉందని.. రాముడికి సురేశ్ ఫోన్ చేసి చెప్పాడు. రాముడు పెద్దముద్దునూరుకు వెళ్లాక అందరూ కలిసి మద్యం తాగారు. ఆ తర్వాత సురేశ్.. తన వెంట తెచ్చుకున్న పెద్ద ప్లాస్టర్‌ను రాముడి ముక్కు, నోటిపై అతికించాడు. దీంతో అతడు ఊపిరి ఆడక చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని కంకర రోడ్డుపై పడేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. తన కుమారుడు మృతిపై అనుమానం ఉందంటూ పోలీసులకు రాముడి తండ్రి ఫిర్యాదు చేయగా.. అసలు విషయం బట్టబయలైంది. ఆమెతో పాటు, ప్రియుడు సురేశ్ సహకరించిన బాలపీరు, హనుమంతును అరెస్టు చేశారు.



# దీపికా స్థానంలో అలియా?

'కల్కి-2' సినిమా నుంచి దీపికా పడుకోన్‌ను తప్పించడం.. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు సినీప్రియుల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీశాయి. ఈ వివాదం గురించి దీపికా పడుకోన్ పలు ఇంటర్వ్యూల్లో పరోక్షంగా ప్రస్తావన తీసుకొస్తున్నది. దీంతో ఈ కాంట్రవర్సీ ఇప్పట్లో ముగిసిపోయేలా లేదని అంటున్నారు. ఇదిలా ఉండగా.. 'కల్కి-2' వంటి ప్రతిష్టాత్మక ఫ్రాంఛైజీ నుంచి దీపికా పడుకోన్ వైదొలగడంతో ఆమె స్థానాన్ని ఎవరు భర్తీ చేయబోతున్నారన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం దీపికా స్థానంలో అలియాభట్ నటించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఈ దిశగా చర్చలు జరుగుతున్నాయని, అన్నీ ఫైనలైజ్ అయ్యాక అధికారిక ప్రకటన వెలువడుతుందని ముంబయి సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. 'కల్కి-2' చిత్రంలో దీపికా స్థానంలో నటించే కథానాయిక విషయంలో ఇప్పటికే పలువురు అగ్ర తారల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే చిత్రబృందం నుంచి అధికారికంగా వెలువడితేనే ఈ విషయంలో స్పష్టత వస్తుందంటున్నారు. ఇదిలావుంటే.. 'కల్కి-2' చిత్రానికి 'కర్ణ 3102 బీసీ' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.



# నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది ..

### నటి మృణాల్ ఠాకూర్

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ గతంలో ఒక ఇంటర్వ్యూలో నటి బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయంపై మృణాల్ తాజాగా స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా క్షమాపణలు తెలిపారు. వైరల్ అవుతున్న వీడియోలో, మృణాల్ తాను బిపాసా కంటే అందంగా ఉంటానని, ఆమె "కండలు తిరిగిన పురుషుడిలా" కనిపిస్తారని పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు నెటిజన్లు, బాలీవుడ్ ప్రముఖులు ఆమె వ్యాఖ్యలను బాడీ షేమింగ్‌గా అభివర్ణిస్తూ తీవ్రంగా విమర్శించారు.

# రక్తం చిందించని ఎమోషనల్ వార్



'ఈ సినిమాలో నేను పోషించిన వరుణ్ పాత్ర ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వయొలెన్స్ క్రియేట్ చేస్తుంది. బెర్ముడా ట్రయాంగిల్ తనపై నుంచి ఎలాంటి నౌక వెళ్లినా లాగేసుకుంటుంది. ఈ సినిమా కూడా అలాంటి ముక్కోణపు ప్రేమకథ. చూసిన వాళ్లందరినీ తనలోకి లాగేసుకుంటుంది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా నటించినతాజా చిత్రం 'తెలుసు కదా' ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. నీరజ కోన దర్శకు రాలు. శ్రీనిధి శెట్టి, రాశీఖన్నా కథానాయికలుగా నటించారు. టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మాతలు. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్ధు జొన్నలగడ్డ పైవిధంగా స్పందించారు. నిర్మాతలు విశ్వప్రసాద్, కృతిప్రసాద్ సినిమాకు బ్యాక్‌బోన్ లా నిలిచారని, వారి ప్రోత్సాహం వల్లే సినిమా అద్భుతంగా వచ్చిందని దర్శకురాలు నీరజ కోన తెలిపారు. ఇది తమ సంస్థలో చాలా స్పెషల్ మూవీ అని, ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని నిర్మాత కృతిప్రసాద్ చెప్పారు.

# విమర్శ ముసుగులో ద్వేషం!

'నటుడిగా ప్రతీ సినిమాలో వైవిధ్యం ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా. కథాంశాలపరంగా కూడా కొత్తదనానికి పెద్దపీట వేస్తా. ఒకే రకమైన కథల్ని అస్సలు రిపీట్ చేయను' అన్నారు హీరో ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'మిత్రమండలి' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. విజయేందర్ దర్శకత్వంలో సప్త అశ్వ మీడియా వర్క్స్ సంస్థ నిర్మించింది. ఈ సందర్భంగా బుధవారం ప్రియదర్శి విలేకరులతో ముచ్చటించారు.

# ఏంటీ బ్యూటీ డల్‌గా ఉన్నావు..

ఆలోచనలో పడిపోయిన భాగ్యశ్రీ బోర్సే!

అందాల ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ యూత్‌లో మాత్రం మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య ఎవరినోట విన్నా ఈ అమ్మడు పేరే వినిపిస్తుంది. అంతలా తన అందంతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. భాగ్య శ్రీ బోర్సే మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ మూవీలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీంతో ఆ మూవీ రిలీజైనప్పటి నుంచి ఈ బ్యూటీ యూత్ లేటెస్ట్ క్రష్ అయిపోయింది. ఇక మూవీ విడుదలై అభిమానులను నిరాశ పరిచినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో ఈ బ్యూటీ వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇక ఈ మధ్య విజయ్ దేవరకొండ సరసన, కింగ్ డమ్ మూవీలో కనిపించి మెప్పించింది. కానీ ఈ మూవీలో ఈ బ్యూటీరోల్ అంతగా లేకపోవడంతో ఈఅమ్మడుకు ఇది అంతగా కలిసిరాలేదనే చెప్పాలి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ తన ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారును మాయ చేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు తాజాగా, చాలా డల్‌గా, ఏదో ఆలోచిస్తున్నట్లు కూర్చున్న ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఈ అమ్మడును చూసిన వారందరూ షాక్ అవుతున్నారు. దీంతో ఏంటీ బ్యూటీ చాలా డల్ అయ్యావు.. ఏం ఆలోచిస్తున్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరీ మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# ఫ్యాటీ లివర్



## వచ్చే సమస్యలు, త్వరగా మేలుకోవాలి.....




**హైపోటిక్ స్టీటోసిస్, కాలేయంలో అధిక కొవ్వు చేరటం,**

**అధిక ఆల్కహాల్ వల్ల లివర్స్ సిరోసిస్ రావచ్చు,**

**ప్రారంభ దశలో ఫ్యాటీ లివర్ గు ర్తించి తగ్గించవచ్చు,**

**దీప్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ కోమల్ దీప్తి,**

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 15,**

ప్రతి మనిషి జీవన విధానంలో మార్పులు చేసుకుంటేనే ఈరోజుల్లో చిన్నపాటి జబ్బులతో బయట పడ కలుగుతారని ప్రముఖ డాక్టర్ జనరల్ మెడిసిన్ కోమల్ దీప్తి, దీప్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్ వారు తొవ్వ న్యూస్ ప్రతినిధి తో లివర్ డిసీజ్ ఫ్యాటీ లివర్ పై పలు అంశాలపై డాక్టర్ దీప్తి క్లుప్తంగా వివరించి తెలిపారు. ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయ వ్యాధి) పలు రకాల సమస్యలు ఫ్యాటీ లివర్ వ్యాధి హైపాటిక్ స్టీటో సిస్ లేదా డిఫ్యూస్ హైపాటిక్ కాలేయం కణాలలో అధిక కొవ్వు చేరడంతో వచ్చే పరిస్థితి కొవ్వులను జీవక్రియ చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సాధారణంగా కాలేయంలో కొంత మొత్తంలో కొవ్వు ఉంటుంది నిక్షేపణ కాలేయ కణాలలో (హైపటో సైట్ లు) ఫ్యాట్ 5% కి చేరినప్పుడు లేదా అంతకన్నా ఎక్కువగా ఉన్నప్పుడు అనారోగ్యకరమైన స్థితి గా పరిగణించాల్సి వస్తుందని అన్నారు. ఫాస్ట్ ఫుడ్ తిన్నంతకాలం లివర్ పై ప్రభావం ఉంటుందని డాక్టర్ తెలిపారు. రాబోయే ఒకటి నుండి రెండు దశాబ్దాలలో లివర్ సిరోసిస్ పేషెంట్లు అధికమవుతారని తెలిపారు. ఆల్కహాల్ ప్రభావంలా ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల లివర్ పై పలు రుగ్మతలు వస్తున్నాయని తెలిపారు.

**కొవ్వు కాలే వ్యాధి యొక్క రకాలు,**

నాన్ ఆల్కలిక్ ఫ్యాటీ లివర్ డిసీస్ ( NAFLD) ఆల్కహాల్ లివర్ డిసీజ్ "మద్యం సంబంధిత కాలయ్య వ్యాధి" ఎక్కువగా గుర్తించబడిన ఫ్యాటీ లివర్ ఈ వ్యాధిలో మద్యాన్ని తీసుకోకపోయినప్పటికీ కాలేయంలో కొవ్వు పెరగబోతుంది. సంవత్సరాలు గడిచే కొద్దీ గణనీయమైన నష్టాన్ని దారితీసి ప్రాణాలు మీదికే వస్తుందని అన్నారు. కాలేయ పరిస్థితిని నాలుగు దశలుగా విభజించారు, బిబి1) నాన్ ఆల్కలిక్ ఫ్యాటీ లివర్, 2) నాన్ ఆల్కలిక్ స్టీటో హైపటైటిస్, 3) పైబ్రోసిస్, 4) సిర్రోసిస్,బి నాన్ ఆల్కలిక్ ఫ్యాటీ లివర్ కాలేయ కణాలకు ఎటువంటి వాపు లేదా హాని కలగజేయకుండా కాలేయంలో కొవ్వు నిక్షేపణ జరగడం ద్వారా సాధారణ కొవ్వు కాలేయ పరిస్థితిగా కూడా పిలవబడుతుంది, హెపటో మెగలీ వల్ల కడుపులో అసౌకర్యం నొప్పి ఉండవచ్చు, బిబి పెబ్రోసిస్ ఫ్యాటీ లివర్ ఫెబ్రోసిస్ అనేది కాలేయములో దీర్ఘకాలిక వాపు కారణంగా కాలేయంలో పక్కనే ఉన్న హైపర్తికి రక్తనాళం లో కణజాలం ఫిబ్రోసిస్ ఏర్పడుతుంది,

సిర్రోసిస్ ఫ్యాటీ లివర్ సిర్రోసిస్ అనేది అత్యంత తీవ్రమైన దశ ఇది దీర్ఘకాలిక వాపు తర్వాత ఉద్భవిస్తుంది కాలేయం సంతోషం చెందుతుంది అదే విధంగా శాశ్వత మచ్చలు ఏర్పడి నోద్యులర్ గా కంతులతో కూడి కనిపిస్తుంది, ఇటీవల కాలేయం క్యాన్సర్ క్రింద దారితీస్తుందని తెలిపారు,

మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం మధ్య వ్యవస్థ నుండి తొలగించడానికి చాలా వరకు జీవకయ చేస్తుంది. ఈ విచ్ఛిన్న ప్రక్రియ అనేది కాలేయ కణాలకు హాని కలిగించే విషపూరిత సమ్మేళనాలను ఉత్పత్తి చేసి తద్వారా వాపును ప్రేరేపించి శరీరం యొక్క స్వాభావిక రక్షణాలను ప్రభావితం చేస్తుంది, బిబిఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ సాధారణంగా ఆల్కహాల్ తీసుకోవడం మానేసిన తర్వాత లివర్ మెరుగుపడుతుంది అని తెలిపారు, మద్యం తీసుకోవడం వల్ల తీవ్రమైన కాలేయ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు,

ఆల్కహాలిక్ హైపటైటిస్, కాలేయం యొక్క వాపు ద్వారా వచ్చే అనారోగ్య పరిస్థితి. ఫలితంగా జ్వరం వికారం వాంతులు కడుపునొప్పి కామెర్లు వంటి లక్షణాలు వస్తాయని తెలిపారు.

ఆల్కహాలిక్ సిరోసిస్- కాలేయ కణాలు పైబ్రస్ మచ్చ త కూడిన కణజాలంను అభివృద్ధి చేసే తీవ్రతరమైన దేశ లో ఉంటుంది,

కాలేయం దెబ్బతినే స్థాయి మద్యాన్ని సేవించే మోతాదును బట్టి పెరుగుతూ ఉంటుంది ఆల్కలికి ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది మద్యం తీసుకోవడం వల్ల ఏర్పడే కాలేయం నష్ట ప్రారంభం దర్శనం సూచిస్తుంది, ఇది క్రమేపీ ఆల్కాలకు హైపటైటిస్ మరియు సిర్రోసిస్ వ్యాధులకు దారితీస్తుంది అని అన్నారు. ప్రజలు రానున్న రోజులలో అతి జాగ్రత్తగా మద్యం తీసుకోకుండా ఉంటేనే జీవనశైలిలో మార్పులు ఉంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ వల్ల తీవ్ర అనారోగ్యం వ్యాప్తి చెంది ఉబకాయం వల్ల తీవ్ర సమస్యలు ఎదురై ప్రాణాల మీదకు వస్తుందని డాక్టర్ కోమల్ దీప్తి తెలిపారు.

# గురక వేధిస్తుందా ?



గురక.. చాలా మందిని వేధించే సాధారణ సమస్య. చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొనే ఉంటారు. గురక సాధారణంగానే భావించినా ఇతర అనారోగ్య సమస్యలకు సైతం దారి తీస్తుందని వైద్యులు చెబుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా గురక మూర్ఛకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మూర్ఛ అనేది పుట్టుకతోనే వస్తుంది. అయితే గురక ఉన్న వారికి కూడా భవిష్యత్తులో మూర్ఛ వచ్చే అవకాశాలు ఉంటాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. మూర్ఛ రావడానికి పక్షవాతం, అధిక రక్తపోటు, మెదడులో కణితి వంటి రకరకాల అంశాలతో పాటు గురక కూడా ఒక కారణమని పరిశోధకులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా 60 ఏళ్ల తర్వాత మూర్ఛ రావడానికి కారణమని అంటున్నారు. నిద్ర పోతున్నప్పుడు కాసేపు శ్వాస ఆడకపోవటం (స్లీప్ అప్నియా), రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గటానికీ సంబంధం ఉంటున్నట్టు తేలింది. కొందరిలో నిద్రపోతున్న సమయంలో గొంతు వెనకాల భాగం వదులై శ్వాస మార్గానికి అడ్డుతగులుతుంది. ఈ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతుంది. రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గడంతో ఉక్కిరిబిక్కిరై బిగ్గరగా గురక పెడుతూ తిరిగి శ్వాస తీసుకుంటుంటారు. ఇదంతా మనకు తెలియకుండానే జరుగుతుంది. ఈ ప్రక్రియ పలు రకాల సమస్యలకు దారి తీస్తుంది. అందులో వృద్ధాప్యంలో మూర్ఛ రావడం కూడా ఒకటని నిపుణులు చెబుతున్నారు. నిద్రపోతున్న సమయంలో శ్వాసలో ఇబ్బందులు తలెత్తే వారికి మూర్ఛ వచ్చే అవకావాలు రెండింతలు పెరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. దీర్ఘకాలంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడం, ఆక్సిజన్ శాతం తగ్గడంతో మెదడులో మార్పులు తలెత్తే అవకాశముందని, మూర్ఛ రావడానికి ఇదే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందుకే గురక సమస్య వేధిస్తుంటే అందుకు సంబంధించి జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

# రాత్రుళ్లు అన్నం

## బదులుగా చపాతీలు తింటున్నారా..?

ఈమధ్యకాలంలో చాలామంది యువతకు ఊబకాయం పెద్ద తలనొప్పిగా మారింది. దానికోసం తమ బరువును కంట్రోల్ చేయాలని శతవిధాల తాపత్రయపడుతుంటారు. అందుకోసం రాత్రిపూట అన్నం మానేసి మరీ చపాతీలు తినడం మొదలుపెడుతుంటారు. అయితే ఇలా ఉన్నఫలంగా వైట్ రైస్ బదులు రాత్రుళ్లు చపాతీలు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే క్రమంలో ఒక పూట పూర్తిగా రైస్ మానేసేకంటే.. అన్నం తక్కువ తిని.. చపాతీలు ఎక్కువ తీసుకోవడం బెటర్ అని డాక్టర్ల సూచన. అలాగే రాత్రుళ్లు వేడివేడి చపాతీలు తినే బదులు నిల్వ ఉన్న చపాతీలు తినడం ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు డాక్టర్లు. అప్పుడే వేడిగా వచ్చే చపాతీల్లో నూనె కంటెంట్ ఎక్కువ ఉంటుందని.. అలా కాకుండా నిల్వ ఉండే చపాతీలు, రోటీల్లో పోషకాలు ఎక్కువ ఉండటం వల్ల.. అవి తింటే బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు తగ్గిపోతాయన్నది వైద్యుల వాదన. అలాగే రక్తహీనతతో బాధపడుతున్నవారు కూడా చపాతీలు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చునని అంటున్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.



# టార్పాలిన్లు,గన్ని బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచాలి

## బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి



యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 15

మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అవసరమైన మేరకు టార్ఫాలిన్లు, గన్నీ బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచి సహకరించాలని బిజెపి రామన్నపేట మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి సూచించారు.బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఎక్కడా నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 15:



రామన్నపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని బుధవారం నకరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని స్థితిలో ఉన్నారు.ముఖ్యమంత్రికి రాజకీయాలు తప్ప రైతుల బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేడు.కేసీఆర్ హయంలో సీజన్ మొదలయ్యేకంటే ముందే కావలసిన వనరులు సమకూర్చే వారమని తెలిపారు.అధికారులు, మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలులో లోపాలు లేకుండా చూసామని,కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టపోయేలా చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల కమీషన్ల పేరుతో మిల్లర్లు రైతుల నుండి దోచుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకులు దళారులతో చేతులు కలిపి రైతుల నుండి దారుణంగా తోచుక తింటున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు ముడుపులు ముడితే చాలు అన్నచందంగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. ప్రభుత్వం 2300 మద్దతు ధర ఇస్తే మిల్లర్లు మాత్రం రైతులకు 1500 ఇస్తున్నా మిల్లర్లను ఎందుకు ప్రభుత్వం హెచ్చరించడం లేదు...? రేవంత్ రెడ్డి హయాంలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి రాష్ట్రంలో దాపురించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారు.కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేకుండా రైతు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలి.కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, జిల్లా నాయకులు రమేష్, ఎస్.కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, లవణం రాము ,దుండగుల సమ్మయ్య, ఎండి అజాజ్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, రాస వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీశైలం, లవణము ఉపేందర్, ఎండి మోసబ్ ,నల్ల సైదులు, ఎండి అంజద్, వంగాల బాబు, గట్టు నరేష్, గణేష్, కలీం, యాదయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే ధ్యేయంగా భాజపా పర్యటన

## గ్రామాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించి పోటీ చేసే అభ్యర్థులను తీర్మానం చేసి ప్రతిపాదించారు.

## గ్రామంలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చెయ్యాలి.

### రాణా ప్రతాప్ రెడ్డి .







తొవ్వ నర్సంపేట, అక్టోబర్ 15, తొవ్వ న్యూస్:

భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో ఇటుకాలపెల్లి ఎంపిటిసి స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్రెడ్డిపాల్గొని,మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టు తీర్పు కారణంగా వాయిదా పడ్డప్పటికి ఏ క్షణాన అయినా మళ్ళీ నోటిఫికేషన్ రావచ్చు అని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జరిగిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అని అన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేస్తూ నియోజకవర్గంలోని ఎంపిటిసి జడ్పిటిసి, సర్పంచ్ స్థానాలకు ఏ రిజర్వేషన్ వచ్చిన పోటీకి అభ్యర్థులు ఉన్నారనీ అన్నారు. గ్రామాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించి పోటీ చేసే అభ్యర్థులను తీర్మానం చేసి ప్రతిపాదించారు. గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు.వారి దొంగ హామీలను ప్రజలకు తెలియజేస్తూ మన కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అర్థం అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని అన్నారు.పోటీ చేసే అభ్యర్థులు, కార్యకర్తలు అందరూ సమన్వయం చేసుకొంటూ గెలుపు లక్ష్యంగా పని చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,మండల ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్, మాజీ వార్డ్ మెంబర్ తాళ్లపెల్లి కల్పన , గర్వాందుల రవీందర్, కేశబోయిన నరేష్, చీకటి శ్రీనివాస్ ,నానబోయిన కోంరయ్య, ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి.









నర్సంపేట, అక్టోబర్ 15, తొవ్వ న్యూస్:

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ దశదిన కర్మకు ఆయన హాజరయ్యారు. ఎమ్మెల్యే తల్లి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఎమ్మెల్యేతో పాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీఎం నివాళులర్పించడంతో పాటు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె.ఆర్.నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, యశాశ్విని రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, రఘువీరరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## సీఎం రాక సందర్భంగా పోలీసుల భారీ బందోబస్తు.

కలెక్టరేట్ లో హెలిప్యాడ్ వద్ద సీఎం రాగానే కలెక్టర్ స్నేహా సబర్, సిపి సన్ ప్రీత్ సింగ్ తో పాటు అధికారులు స్వాగతం పలికారు. సీఎం హన్మకొండకు రావడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. హన్మకొండ సుబేదారి లో ఉన్న కలెక్టరేట్ నుంచి ఒడ్డెపల్లిలోని పిజెఆర్ కళ్యాణ మండపం వరకు ఈ ఏర్పాట్లను చేశారు. నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో బందోబస్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దొంతి మాధవరెడ్డిని పరామర్శించేందుకు రావడంతో నర్సంపేట నియోజకవర్గం పరిధిలో ఆనందం కనిపించింది. ఇప్పటి వరకు అంటీముట్టనట్లు ఉన్న సీఎం, ఎమ్మెల్యేలకు మధ్య సఖ్యత కుదరడంతో నియోజకవర్గానికి ఇక డోకా లేదని భారీగా నిధుల తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బరిలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్

## ఏఐసిసిపరిశీలకులు పట్నాయక్ కు దరఖాస్తు అందజేత



తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 15

మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష నియామకంలో తనకు చోటు కల్పించాలంటూ జిల్లాలోని నెల్లికుదురు మండలం నేనాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ తనకు అవకాశం కల్పించాలంటూ బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పరిశీలకులు పట్నాయక్ కు తన దరఖాస్తు అందజేశారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే పార్టీలో చేరి గత 15 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందిస్తున్నానని తాను నైనాల ఎంపీటీసీగా, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాసేవలో కొనసాగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొనాలని తనదైన సేవలను గుర్తించి తనకు జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలని, బీసీ సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెప్తున్నా నేతలు బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ప్రజాసేవలో అనేక ఉద్యమాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, జిల్లాలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తనదైన శైలిలో ఉద్యమిస్తున్నానన్నారు. ప్రభుత్వంలోని పెద్దలు తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి కేటాయిస్తే తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేస్తానన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులను అందరికీ విజ్ఞప్తి చేశానని అవకాశం కల్పిస్తే పార్టీని జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్తారని అన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

## మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..



తొవ్వ,కేసముద్రం,అక్టోబర్ 15: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ద్వారా రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి ఆయన చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన పలువురి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఎంపీడీవో క్రాంతి కుమారి, ఎమ్మార్వో జి.వివేక్, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న ,ఆర్టీవో మెంబర్ రావుల మురళి ,మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలలో ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు.

## -పశువైద్యాధికారి బానోత్ లక్ష్మి.

**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 15.**



తెలంగాణ ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వ సహకారంతో పశు వైద్య శాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు నిర్వహించనున్నట్లు బయ్యారం మండలం గంధంపల్లి పశువైద్యశాల డాక్టర్ బాణోత్ లక్ష్మి తెలిపారు. పశు వులకు గాలికుంటూ వ్యాధికి టీకా కార్యక్రమం నిర్వహించారు.172 గేదెలకి 23 ఆవులకి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి ఇది పికారో వైరస్ వలన సోకుతుందనీ,మన రాష్ట్రంలో ఎక్కువగా ఓఏ, ఏఎస్ ఐఏ - 1 స్టెయన్స్ వలన సంభవిస్తుందని వ్యాధి సోకడం వల్ల మరణాల శాతం తక్కువ అయినప్పటికీ, పశువుల ఉత్పాదక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం కుంటుపడుతుందని తెలిపారు.నోరు ,గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడతాయి.చొంగ కారుతుంది.పాలు దిగుబడి, గణనీయంగా తగ్గుతుంది.గిట్టలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పని చేయలేవు.వ్యాధి సోకున ఆవులు, గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉంది.నివారణ పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలి.నాలుగు నెలల వయసు దాటిన దూడల,పెద్ద పశువులను ఏడాదికి రెండుసార్లు ఆరు నెలలకు ఒకసారి వ్యాధి ,నిరోధక టీకాలు చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది బి.వినోద గోపాలమిత్ర ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం.

## డివిహెచ్ఓ డాక్టర్. ఎం బాలకృష్ణ.,డాక్టర్. శ్రీలక్ష్మి.

ఖానాపూర్, అక్టోబర్ 15, తౌవ్వ న్యూస్:





ఖానాపురం పశువైద్యశాల ఆవరణలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.డాక్టర్ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవానికి డివిహెచ్ఓ డాక్టర్ ఎం. బాలకృష్ణ వరంగల్ జిల్లా టీకాల కార్యక్రమం ప్రారంభించారు. నర్సంపేట గ్రీన్ మార్కెట్ వైస్ చైర్మన్నాఖమూరి హరిబాబు పాల్గొనికార్యక్రమం యొక్క పోస్టర్ ఆవిష్కరించి పాడి రైతులను ఉద్దేశించి రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని, దూడల పెరుగుదలకు తగు జాగ్రత్తలు పాటించాలని నట్టల నివారణ చేసుకోవాలని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. నర్సంపేట ఏడి డాక్టర్ బి ఎన్ రెడ్డి పాల్గొని పాడి పశువుల వ్యాధులు వాటి నివారణ మరియు పశుగ్రాసాల ప్రాముఖ్యత వివిధ రకాల పశుగ్రాసాల గురించి రైతులకు వివరించారు. డాక్టర ఏం. బాలకృష్ణ డి వి హెచ్ ఓ వరంగల్ సీజన్ వైజ్ గా వచ్చే దొబ్బవాపు జబ్బ వాపు గాలికుంటు వ్యాధుల గురించి మరియు వాటిని ముందు జాగ్రత్తగా తీసుకోవలసిన జాగ్రత్తలు, వాడవలసిన టీకాల గురించి సవివరంగా చెప్పడం జరిగింది. ఖానాపురం మండల డాక్టర్ ఎస్. శ్రీ లక్ష్మీ మండలంలోని పశు సంపద వివరాలు పశువులకు వచ్చే వ్యాధుల గురించి వైద్య సిబ్బంది అందించే సేవల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలగురించిసవివరముగా తెలియజేయడంజరిగింది.సుమారుగా 80 వరకు ఆవుజాతి పశువులకు 60 గేద జాతి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని, 30 నుండి 40 వరకు లేగలకు దూడలకు నట్టలనివారణమందులుత్రాగించినట్లు తెలిపారు. ఈ టీకాల కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల14వతేదీవరకునిరంతరాయంగా అన్ని గ్రామాలు పూర్తయ్యే వరకుకొనసాగుతుంది.ఈకార్యక్రమంలో డాక్టర్ ఆర్. వింధ్య వి ఏ బాంజీపేట , జే బాన్య వి ఎల్ ఓ, మొహమ్మద్. ఇసాక్ వీఎల్ఓ, ఎండి మాషుక్ వి ఏ, ఎండి .మాజీద్ ఓ ఎస్, గోపాలమిత్రులు సిహెచ్ లక్ష్మీనారాయణ, కే చారి, మధుకర్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

తౌవ్వ, గార్ల అక్టోబర్ 15:




గార్ల మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం దగ్గర ధనుష్కోటిలో తల్లి ఆసియమ్మ, తండ్రి జైనులబ్దీన్ లకు జన్మించాడని, అబ్దుల్ కలాం పేపర్ బాయ్ గా కూడా పని చేశాడని, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో రక్షణ రంగా పరిశోధనా సంస్థలు వివిధ పదవులను నిర్వహించి భారత రాష్ట్రపతి గా తమ సేవలను అందించారని, భారత ప్రభుత్వాలు ఏపీజే అబ్దుల్ కలాం ను పద్మ విభూషణ్, పద్మభూషణ్, భారతరత్న బిరుదులతో సత్కరించారని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి నాగూర్, డాక్టర్ బి. చార్లీ, ఇ.పున్నమి చందర్, ఏ. రాజేష్, డాక్టర్ జి. సుందరయ్య, ఎం.వీరన్న, ఎన్. స్వరూప రాణి, ఇ.అనూష, ఎం. లావణ్య, ఆధ్యాపకేతరులు సిహెచ్. పద్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యారులకు ఉపాధ్యాయుల స్నాక్స్ వితరణ

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తౌవ్వ ప్రతినిధి :అక్టోబర్ 15



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు భారతదేశ మాజీ రాష్ట్రపతి మిసైల్ మ్యాన్ భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు , ఉదాధ్యాయులు డా. అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పమాలాలంకరణ చేసి అతని ఆదర్శ జీవనం గురించి, అతని ద్వారా విద్యారులు ఆచరించాల్సిన అంశాలను వివరించారు. అనంతరం పాఠశాలలో ప్రతీరోజు ఉదయం సాయంత్రం 9వ,10వ తరగతుల విద్యారులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నందున ఖాళీ కడుపులతో చదవడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారికి ప్రతీరోజు పాఠశాల తరపున స్నాక్స్ అందివ్వడానికి ఉపాధ్యాయులందరు కంట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదివి తామూ అబ్దుల్ కలాంలా గొప్ప స్థాయికి ఎదగాలని పాఠశాల గెజిటెట్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, పాల్వంచ హరికిషన్, గాదె పారిజాత అమరయ్య, గణేశ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# బీసీల 42% రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి.

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తౌవ్వ ప్రతినిధి: అక్టోబర్ 15



బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని రామన్నపేట మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో, బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటి ఆధ్వర్యంలో బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి దాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఆపడానికి ప్రయత్నం చేస్తూ, గవర్నర్ వద్ద ఉన్న బిసి బిల్లు పాస్ అవ్వకుండా చేసి,ఇప్పుడు హైకోర్టులో స్టే విధించినా బిజేపి ఎలాంటి ఉలుకుపలుకు లేకుండా బీసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు హడావుడిగా అమలు చేశారని, మరి బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్నా కొలిక్కి రాకుండా, మొండి వైఖరి ప్రదర్శిస్తూ ఉన్నదని, తక్షణమే బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని అన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18వ తారీఖున చేసే నిరసన ధర్నా , రాస్తారోకో కార్యక్రమాలను అన్ని బీసీ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనీయర్ నాయకులు వీరమల్ల.ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, భగవంతం, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, రచ్చ దయాకర్, ఊట్కూరి కృష్ణ, పెండెం రవీందర్ , సల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ నగర బహిష్కరణ

తౌవ్వ : 15 అక్టోబర్,ఎల్బీనగర్ ప్రతినిధి'



నగరానికి చెందిన ఓ రౌడీషీటర్ ని నగర బహిష్కరణ చేశారు వివరాల్లోకి వెళితే జి. సుధీర్ బాబు %ఖూా% రాచకొండ పోలీస్ కమిషనర్, ఆదిబట్ల %ూనూ% సమర్పించిన రికార్డులను పరిశీలించిన తర్వాత, తేదీ.30.09.2025 న హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫస్లీ, సెక్షన్ 26(1) నిబంధనల ప్రకారం రౌడీ షీటర్ అయిన కొడుదుల నవీన్ రెడ్డి %ూ/శీ% కోటి రెడ్డి, వయస్సు: 32 సంవత్సరాలు, %ూఎఎ%: వ్యాపారం, %=/శీ%. ప్లాట్ నెం. 34, తిరుమల హోమ్స్, మన్నెగూడ, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా. %చీ/శీ% ముషంపల్లి గ్రామం, నల్గొండ మండలం మరియు జిల్లాకు చెందిన వ్యక్తికి నగర బహిష్కరణ ఉత్తర్వులు నోటీసును జారీ చేశారు. స్థానికంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు, ఏసీపీ ఇబ్రహీంపట్నం ద్వారా నోటీసు అందిన ఏడు రోజులలోగా, తనను రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి నుండి 6 నెలల పాటు ఎందుకు బహిష్కరించకూడదో కారణం తెలపాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. పైన పేర్కొన్న కొడుదుల నవీన్ రెడ్డి

కోటి రెడ్డి (రౌడీ షీటర్) పై ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో దాడి, హత్యాయత్నం, క్రిమినల్ బెదిరింపులు, మరియు అల్లర్లు, వంటి నేరాలతో సహా పలు క్రిమినల్ కేసుల నేర చరిత్ర ఉంది. అతను ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, భయాందోళనలు సృష్టించడంలో పేరుగాంచాడు. అతని నిరంతర బెదిరింపుల కారణంగా, ప్రజలు అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి లేదా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడానికి భయపడుతున్నారు. కావున నగర బహిష్కరణ విధించటం జరిగింది.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పుకొట్టాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 15




బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. రామన్నపేట సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్న వాటిని ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. బిజెపి గత కాలం నుండి రిజర్వేషన్లకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జరిగే రాజకీయ నాటకీయ పరిణామాలకు బిజెపిని కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేయాలని అన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపి గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వరద సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్ భావనలపల్లి బాలరాజు నాగటి ఉపేందర్ గొరిగెసోములు గాదె నరేందర్ తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండి రషీద్, మేడి గణేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కునూరు మల్లేశం,గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ఫర్ జస్టిస్ కు మాదిగ హక్కుల దండోరా మద్దతు,

**42 శాతం రిజర్వేషన్ అమలకు కేంద్ర ప్రభుత్వం స్పందించాలి,**

**బీసీ రిజర్వేషన్ సాధనకు సంపూర్ణ మద్దతు,**

**తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్**

తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 15,:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అమల పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన తవ్వ ప్రతినిది తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచేందుకు కృత నిశ్చయంతో ఉండగా అందుకు సంబంధించిన బిల్లును చట్టసభల్లో తీర్మానం చేసి గవర్నర్కు పంపగ గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గుంట నక్క రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఈనెల 18న తలపెట్టిన బీసీ జేఏసీ చేపట్టిన రాష్ట్ర బంద్ ఫర జస్టిస్ కు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కంకణం గట్టుకుందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపేందుకు ప్రజలందరూ కూడా కృషి చేయాలని వివిధ రాజకీయ నాయకులు పక్షాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో నాయకులు పడిశాల వెంకన్న. మునగలేటి వీరస్వామి. బొడ్డు వెంకయ్య బాబు. పిల్లిగుండ్ల ముత్తయ్య. దుప్పటి బాబురావు.బొడ్డు వెంకయ్య. బాబు జంగం. నగేష్. కొండపల్లి మధు. శేఖర్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు

యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి : అక్టోబర్ 15




అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భం బుధవారం వలిగొండ మండలం లోతుకుంట తెలంగాణ మోడల్ స్కూల్%ు% జూనియర్ కళాశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్), చైల్డ్ హెల్ప్ లైన్, జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ మరియు స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత మరియు బాల్య వివాహాలపై, మహిళా సాధికారతపై వివరంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, బాల్య వివాహాల నిర్మూలన, బాలికలపై హింస నివారణ మరియు బాలికల విద్యను ప్రోత్సహించడం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగుస్తామని ప్రతి బాలికకు సమాన అవకాశాలు, సురక్షిత వాతావరణం కల్పించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఎం దశరథ, ఉమెన్ ఎంపవర్ ( హబ్ ) భార్గవి, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ వి. సోమ నరసయ్య, టీజీఎమ్ఎస్ ప్రిన్సిపాల్ రాయిస్ ఉన్నిసా, స్కోప్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ బి. నరసింహ రాజు , సిహెచ్. వెంకటేష్ మరియు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న జరిగే 'బంద్'కు సంపూర్ణంగా బలపరుస్తున్నాం

**తెలంగాణ బీసీ సాదన సమితి గార్ల మండల కన్వీనర్ జంపాల వెంకన్న**



తొవ్వ, గార్ల అక్టోబర్ 15బీ

ఈ నెల 18న జరిగే బంద్ ను విజయవంతం చెయ్యాలని

తెలంగాణ బీసి సాదన సమితి గార్ల మండల కన్వీనర్ జంపాల వెంకన్న పిలుపునిచ్చారు.అనంతరం బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి, కేంద్రం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జంపాల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందని, రిజర్వేషన్ల అంశంపై కేంద్రం రాజకీయాలు చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలు బిసిల పట్ల కేంద్రానికున్న వ్యతిరేక వైఖరి బహిర్గతమవుతోందని అన్నార. తెలంగాణ ఉభయ సభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నరుకు ఆమోదానికి పంపారని, ఈ బిల్లును ఆమోదించి ఆర్డినెన్సు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు.బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సింగు రమేష్,రాజు,సతీష్,సాంబా,రగురామ్,ఉమేష్,వినయ్, తదితరులు పాల్గొన్నారు

# 19న రామన్నపేటలో జరిగే యువ కమ్యూనిస్టుల సమ్మేళనం జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 15

డిసెంబర్ 19న రామాన్నపేట లో జరిగే యువ కమ్యూనిస్టుల సమ్మేళనం జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యాలయంలో నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై సమశీల పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు పోతున్న సిపిఎం ఆధ్వర్యంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సమ్మేళనంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని యువత పెడదోరని పట్టకుండా సన్మార్గంలో పయనించే ఏవిధంగా దోపిడీ లేని సమాజంపై ప్రశ్నించేలా తీర్చిదిద్దడం కోసం సమాయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరవుతున్నారని మండల వ్యాప్తంగా యువ కమ్యూనిస్టులు అధిక సంఖ్యలో హాజరై జయపదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ల నరసింహ చారి,బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, ఎండి రషీద్, గొరిగే సోములు,నాగటి ఉపేందర్,వేముల సైదులు, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్, పులి బిక్షం, గుండాల ప్రసాద్, శానగొండ వెంకటేశ్వర్లు,మెట్టు శ్రవణ్ కుమార్, శానకొండ రామచంద్రం, బొడిగె వెంకటేష్, తుర్కపల్లి నరేష్, కంబాలపల్లి మత్స్యగిరి, ఎర్ర బిక్షపతి, పల్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.